క్లుప్తంగా

అంబేడ్కర్ విగ్రహ పనుల పరిశీలన


అంబేడ్కర్ సెంటర్‌లో నూతన విగ్రహం వద్ద పనులను పరిశీలిస్తున్న మోషేనురాజు

సాక్షి, భీమవరం: పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహం వద్ద జరుగుతున్న నిర్మాణ పనులను శనివారం శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు పరిశీలించారు. ఈసందర్భంగా విగ్రహం వద్ద చేపట్టాల్సిన పనులకు సంబంధించి కొన్ని సూచనలు చేశారు. విగ్రహావిష్కరణ త్వరలో చేయనున్నందున పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ దాసి రాజు, తహసీల్దార్, మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఎబిలిటీ స్కిల్స్ పుస్తకావిష్కరణ


బిల్డింగ్ పర్సనాలిటీ అండ్ ఎంప్లాయ్ ఎబిలిటీ స్కిల్స్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి చదువుకునే దశలోనే ఉపాధి పొందే విధంగా విద్యా బోధన, స్కిల్‌డెవలప్‌మెంట్, పోటీ పరీక్షలను తట్టుకునే విధంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్, కెరీర్ గైడెన్స్ రచయిత డాక్టర్ షేక్ సులేమాన్ చెప్పారు. శనివారం భీమవరంలో ఆయన రచించిన 'బిల్డింగ్ పర్సనాలిటీ అండ్ ఎంప్లాయ్ ఎబిలిటీ స్కిల్స్ '' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బొమ్మిడి రవి శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, వాస్కూరిశ్రీనివాసరావు, మేడిది చినబాబు, మేడపల్లి ఇశ్రాయేలు, బుడ్డిగ గోపి తదితరులు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్, ప్రయాణికులపై ఆటో డ్రైవర్ దాడి

ఆకివీడు: ఆటో బస్సు ఢీకొన్న సంఘటనపై ఆటో డ్రైవర్లు బస్సు డ్రైవర్ నాయక్, కండక్టర్ కుమార్, కొంతమంది ప్రయాణికులపై దాడి చేసిన సంఘటన శనివారం ఆకివీడులో చోటు చేసుకుంది. భీమవరం నుండి ఏలూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, తాడినాడకు చెందిన ఆటో భీమవరం వైపు వెళుతుండగా భీమవరం రైల్వే గేట్ సమీపంలో ఢీకొన్నాయి. సంఘటనపై ఆర్టీసీ డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసి అక్కడ నుండి బస్సు ఏలూరు బయలుదేరింది. ఆకివీడు బస్టాండ్‌కు వచ్చేసరికి కొంతమంది ఆటో డ్రైవర్లు బస్సును వెంబడించి ఆకివీడులో నిలుపుదల చేసి దాడికి పాల్పడినట్లు నాయక్, కుమార్, కొంతమంది ప్రయాణికులు ఆకివీడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు విలేకరులకు చెప్పారు. సంఘటనపై పోలీసులు ప్రస్తుతం కేసు నమోదు చేయలేదు.

బైబిల్ బోధనలు శాంతిని సూచిస్తాయి


రన్‌ఫర్ జీసస్ కార్యక్రమం ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ

నరసాపురం: బైబిల్ బోధనలు సమాజంలో శాంతిని సూచిస్తాయని నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అన్నారు. టి.సంజయ్‌కిషన్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా నిర్వహించే రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం చైర్‌పర్సన్ స్థానిక థామస్‌బ్రిడ్జి వద్ద జండా ఊపిప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరసాపురం ప్రాంతంలో క్రైస్తవ మిషనరీల సేవలు అమోఘమన్నారు. ఈ ప్రాంతంలో క్రైస్తవులు సేవా కార్యక్రమాల ద్వారా అందరిలో సోదరులవలే కలిసిపోయారని చెప్పారు. సంజయ్ కిషన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అన్ని క్రైస్తవ సంఘాలు, క్రైస్తవ ప్రముఖులు, పాస్టర్లను కలుపుకుని రన్‌ఫర్ జీసస్ పేరుతో గత 12 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈస్టర్ పండుగ ముందురోజు ఈ కార్యక్రమం జరుపుతామని చెప్పారు. క్రైస్తవాన్ని ఆచరించడమంటే మెరుగైన జీవన విధానంలోకి రావడమేనన్నారు. థామస్‌బ్రిడ్జి నుంచి అంబేడ్కర్ సెంటర్, స్టీర్‌రోడ్డు మీదుగా 10కెరన్ సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, కౌన్సిలర్ అడిదల శరత్, కమిటి ప్రతినిధులు సికిలే పెర్సిపాల్, చదలవాడ జ్ఞాన ప్రకాష్, ఏడీవీ ప్రసాద్, దాసరి దేవరాజు, కేఎస్ ప్రకాష్, శాంసన్‌రాజు పాల్గొన్నారు.

చలివేంద్రం నిర్వహణ అభినందనీయం

పెనుగొండ: కొడమంచిలి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 30 ఏళ్లుగా చలివేంద్రాన్ని నిర్వహించడం అభినందనీయమని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం అన్నారు. శనివారం పంచాయతీ వద్ద రామాలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. బాలనాగు నరేష్, బాలనాగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్'

దివ్యాంగుడను. అంగవైకల్యంతో పాటు మానసిక ఇబ్బందులతో జీవిస్తున్నాను. జగనన్న సీఎం అయిన తరువాత నాకు పింఛన్ అందుతుంది. ఇంటికి వచ్చి పింఛన్ సొమ్మును అందజేస్తున్నారు. మా అమ్మకు కాపు నేస్తం పథకం అందజేస్తున్నారు. డ్వాక్రా రుణమాఫీ పథకంలో ఆసరా అందుకుంటున్నాం. తమ కుటుంబానికి ఆర్థిక చేయూతనిస్తూ ఆదుకుంటున్న జగనన్నను మరిచిపోలేం. ఆయన మాకు దేవుడు లాంటివాడు. ఆయనే మా భవిష్యత్ అంటూ దివ్యాంగుడైన బొల్లం అయ్యప్ప చెప్పారు. శనివారం ఆ ప్రాంతానికి వెళ్లిన గృహసారథులు, నాయకులు వెళ్లి అయ్యప్ప ఇంటి గోడపై సీఎం జగన్ స్టిక్కర్‌ను అతికించారు. వారు వెళ్లిపోయిన తరువాత స్టిక్కర్‌ను తాకుతూ జగనన్న మా దేవుడంటూ మళ్లీ నువ్వే సీఎం అంటూ చెప్పాడు. – ఆకివీడు


ఆకివీడులోని 10వ వార్డులో గంగానమ్మకోడు వీధిలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమంలోస్టిక్కర్‌ను అతికిస్తున్న మేకా పార్వతి


మాదివాడలో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్‌ను తాకుతూ ముద్దాడుతున్న అయ్యప్ప

ఆకివీడు: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం రెండవ రోజు శనివారం ప్రజా ప్రతినిధులు, నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికీ వెళ్లి సీఎం జగన్‌పాలనపై అడిగిన ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానాల్ని ఆయా ఇళ్లలోని వారు అందజేశారు. ఈ సందర్భంగా గౌడ కార్పొరేషన్ చైర్మన్ మేకా పార్వతి మాట్లాడుతూ బడుగు, బలహీన, మైనార్టీ, అట్టడుగు వర్గాల అభివృద్ధి చెందాలంటే సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. స్థానిక 1వ వార్డులోని గాంధీనగర్, సాయినగర్, మాదివాడ తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు మాట్లాడుతూ ప్రజలు చిత్తశుద్ధితో వైఎస్సార్ సీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ మాట్లాడుతూ చేసిన వాగ్దానాల్ని 99 శాతం అమలు చేసిన ఘనుడు జగన్‌మోహనరెడ్డి అన్నారు. ఆయా కార్యక్రమాల్లో నగర పంచాయతీ వైస్‌చైర్మన్ పుప్పాల పండు, కౌన్సిలర్లు మోటుపల్లి కుమారి, నిమ్మల నాగు, నాయకులు అంబటి రమేష్, ఎండీ. ఆలీ, మోటుపల్లి రాజు, జోగి నాగరాజు, రాజులపూడి వెంకటేశ్వరరావు, ఆరేటి త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

పాలకోడేరులో..

పాలకోడేరు: మండలంలోని గొరగనమూడి, పాలకోడేరు, శృంగవృక్షం, కొండేపూడి, గొల్లలకోడేరు తదితర గ్రామాల్లో రెండో రోజు జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రభుత్వం అందచేస్తున్న పథకాలను వివరించారు. పథకాలు అందుతున్న తీరుపై సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడి స్టిక్కర్లను ఇళ్లకు అంటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గొట్టుముక్కల శివాజీ రాజు, చింతపల్లి వెంకటనారాయణ, ఇంజేటి మరియమ్మ, మాజీ సర్పంచులు పెన్మత్స శ్రీనివాసరాజు, చెల్లబోయిన పాపారావు, దుండి అశోక్ బాబు, మన్నె మహంకాళి, దొడ్ల రవి, బళ్ళ పరమేశ్వరరావు, వైస్ ఎంపీపీలు సోడదాసి నరేష్, ఆదాడ లక్ష్మీ తులసి, చాబత్తిన రవి తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం: 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాలను మండలవ్యాప్తంగా శనివారం రెండో రోజు అత్యంత వేడుకగా ఆయా గ్రామాల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ గూడూరు ఓంకారం మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిత్యం స్పందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అంతా బాసటగా నిలవాలని కోరారు. వీరవాసరంతో పాటు రాయకుదురు, కొణితివాడ ,మడుగు పోలవరం, నేలపోగుల తోలేరు, అండలూరు, నవుడూరు, బలుసుకుయ్యల పాలెం, పంజా వేమవరం, చింతలకోటి గరువు, వీరవల్లి వారి పాలెం, తోకలపూడి, వడ్డే గూడెం, మత్స్యపురి మత్స్యపురిపాలెం, తోకలపూడి, నందమూరి గరువు, పెరికిపాలెం, బొబ్బనపల్లి మెంటేపూడి తదితర గ్రామాల్లో కార్యక్రమాలను గ్రామ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు వైఎస్సార్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు, గొలగాని సత్యనారాయణ, గడ్డం భారతి, చికెలే మంగతాయారు, పంజా ప్రసాదు,బీశెట్టి లక్ష్మి, నేతల జ్ఞాన సుందరరాజు, గెడ్డం భాస్కరరావు, పంజా జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కాళ్లలో..

కాళ్ల: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుంది. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం రెండో రోజు శనివారం మండలంలో ఉత్సాహంగా సాగింది. వైఎస్సార్ సీపీ నేతలు వాలంటీర్లు గృహసారథులు కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు వివరించారు. అంతేకాకుండా గత ప్రభుత్వానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి తేడాను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తూ వారు అనుమతితో ఇళ్లకు స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని అటహాసంగా నిర్వహించారు. మండలంలో అన్ని గ్రామాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు వలంటీర్లు కన్వీనర్లు గృహ సారథులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు ఇంటి ముంగిటకే

భీమవరం అర్బన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హతే ప్రమాణికంగా సంక్షేమ ఫలాలు వలంటీర్లు ద్వారా ఇంటి ముంగిటకే వస్తున్నాయని సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరాస్వామి నాయుడు (పెద్దబ్బు) అన్నారు. భీమవరం మండలంలోని తుందుర్రు గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి గత నాలుగు సంవత్సరాల కాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా ఆరేటి పెద్దబ్బు మాట్లాడుతూ రాష్ట్ర విభజనతోను, కరోనా లాంటి కష్టకాలంలోను రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలయినప్పటికీ నవరత్నాలు ద్వారా పేదలందరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబానికి రూ. 50 వేలు నుంచి 5 లక్షలు వరకు ఆదుకున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జద్దు తాతాలు, సచివాల కన్వీనర్లు చెల్లబోయిన అప్పారావు, కొట్టాల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.


పాలకోడేరులో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం


కోమటికుంట గ్రామంలో ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న దృశ్యం


తుందుర్రు గ్రామంలో స్థానికులతో నాయకులు

ఘనంగా జాతీయ సర్వే దినోత్సవం


ఆటల పోటీల్లో పాల్గొన్న సర్వేయర్లు

భీమవరం (ప్రకాశంచౌక్): జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా సచివాలయ గ్రామ సర్వేయర్లు ఆంధ్ర ప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో భీమవరంలో శనివారం క్రీడా పోటీలు నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, చెస్, హౌసీ తదితర పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర సలహాదారుడు రౌతు రామకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగుల తమ పనిని బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సబ్బితి రమాబాయి, చిల్లకూరి ఎంఎస్ఎన్‌టీ దుర్గరావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎస్.రాంబాబు, కె.నాగభూషణం, కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు నిధుల మంజూరు


భీమవరంలో ఆర్‌అండ్‌బీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్


పంజా వెంకన్న విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ఎమ్మెల్యే గ్రంధిశ్రీనివాస్

సాక్షి, భీమవరం: నియోజకవర్గంలో ఆర్‌అండ్‌బీ రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చెప్పారు. రోడ్ల అభివృదికి సంబంధించి ఆర్‌అండ్‌బీ ఎస్ఈ జీవీ భాస్కరరావు, ఈఈ ఎస్.లోకేశ్వరరావుతో శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్ విలేకరులకు వివరాలను వెల్లడించారు. మండలంలోని ఎల్‌వీఎన్ పురం రోడ్డు మరమ్మతులకు రూ.40 లక్షలు, యమునాపల్లి నుంచి శృంగవృక్షం వరకు రోడ్డు మరమ్మతులకు రూ. 30 లక్షలు, దెయ్యాలతిప్ప నుంచి నాగిడిపాలెం రోడ్డు మరమ్మతులకు రూ.16 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఆయా రోడ్లు మరమ్మతు పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని శ్రీనివాస్ తెలిపారు. నియోజవకర్గంలోని అనేక రోడ్ల పనులు ఇప్పటికే పూర్తి చేశామని ఈ పనులు మరికొన్ని పనులు జరుగుతున్నాయన్నారు. సమావేశంలో డీఈ రామరాజు, జేఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంజా వెంకన్న సేవలు మరువలేనివి

వీరవాసరం: మండలంలోని చింతల కోటి గరువు సర్పంచ్‌గా పనిచేసిన పంజా వెంకన్న ఈ గ్రామ ప్రజల అభిమానంతో పాటుగా, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజల అభిమానాన్ని కూడా చూరగొన్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. చింతలకోటి గరువు సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు ఏర్పాటు చేసిన దివంగత పంజా వెంకన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంజా వెంకన్న సతీమణి వరలక్ష్మి, కుటుంబ సభ్యులతో పాటుగా సర్పంచ్ దాసరి మహాలక్ష్మి మాణిక్యరావు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, గూడూరి ఓంకార్, పోలిశెట్టి దాసు, మానుకొండ ప్రదీప్, గొలగాని సత్యనారాయణ, చికిలే మంగతాయారు, పినిశెట్టి రామారావు, పినిశెట్టి తాతాజి, గెడ్డం భారతి, నాగరాజు శ్రీనివాసరాజు, కాకిలేటి బాసు తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యత


కోపల్లె రొయ్యల పరిశ్రమలో ఉద్యోగులు, యాజమాన్యంతో మంత్రి కారుమూరి

కాళ్ల: ఆక్వారంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. కాళ్ల మండలం కోపల్లెలోని ఒక రొయ్యల పరిశ్రమను ఆయన శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సంస్థ సిబ్బందితో మాట్లాడారు. రొయ్యల ప్రాసెసింగ్ విధానాన్ని, ప్యాకింగ్ తర్వాత అంశాలను అడిగి తెలుసుకున్నారు. అన్ని వర్గాల ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉంటారని స్పష్టం చేశారు. అనంతరం అక్కడ ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులతో మంత్రి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత తేళ్ల రవిబాబు, పెదఅమిరం సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, కాళ్ల మాజీ ఎంపీపీ కందుల వెంకట మల్లికార్జునరావు, భీమవరం ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, బాలం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల నిర్మాణానికి లక్ష విరాళం

ఆకివీడు: స్థానిక వల్లీ దేవ సేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం పునర్నిర్మాణానికి, రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ సభ్యుడు కనుమూరి వెంకట సూర్యనారాయణరాజు(మేడసత్తిరాజు వెంకన్న), లక్ష్మీ కాంతమ్మ దంపతులు శనివారం విరాళాలు అందజేశారు. ఆయా ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులకు రూ. 50 వేలు చొప్పున రూ.లక్ష విరాళం అందజేశారు. ఆయన తల్లిదండ్రులు మేడ సత్తిరాజు, అచ్చాయమ్మల జ్ఞాపకార్థం విరాళం అందజేసినట్లు తెలిపారు.


రూ. లక్ష విరాళం అందజేస్తున్న కనుమూరి మేడసత్తిరాజు వెంకన్న

విరాళం సొమ్మును వార్డు కౌన్సిలర్లు గేదల అప్పారావు, కిమిడి అరుణకుమారిలకు అందజేశారు.

వడలిలో మౌలిక సదుపాయాల కల్పన

పెనుగొండ: వడలి జగనన్న కాలనీల్లో సమస్యలు తొలగించి, మౌలిక సదుపాయాల కల్పనకు చకచకా ఏర్పాట్లు ప్రారంభించారు. ఇటీవల గడపగడపకూ మన ప్రభుత్వంలో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు దృష్టికి కాలనీల్లోని సమస్యలను తీసుకు రావడంతో సత్వరం పరిష్కరించాలంటూ పంచాయతీకి సూచించారు. దీంతో సర్పంచ్ కాసాని విజయలక్ష్మీ పెద్దిరాజు ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. వడలిలో చాకిరేవు పుంతలో 87 మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేశారు. వీటిలో ఇప్పటికే కొందరు ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. దీంతో పాటు ఎస్సీ కాలనీ వద్ద 123 మంది లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు అందించారు. వీటికి విద్యుత్ సదుపాయం, నీటి పైపులైను నిర్మాణాలు చేసారు. అయితే, ఇటీవల కాలంలో మరమ్మతులు రావడంతో పనులు నిలిచిపోయాయి. దీంతో నిర్మాణాలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ తరుణంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో లబ్దిదారులు మాజీమంత్రి శ్రీరంగనాథరాజుకు విన్నవించుకొన్నారు. దీంతో రెండు రోజులుగా పనులు ప్రారంభించారు. కొన్ని ఇంటి స్థలాలు మీదుగా విద్యుత్ వైర్లు సైతం వెళ్లడంతో వాటిని తప్పించి వేయడానికి ఏర్పాట్లు చేయడం ప్రారంభించారు. దీంతో పాటు తాగునీటి పైపులైన్లకు మరమ్మతులు చేసి పునఃరుద్ధరిస్తున్నారు. అదేవిధంగా తుప్పలు, పిచ్చిమొక్కలు పెరిగి పోవడంతో వాటినివారణకు కలుపు నివారణ మందు పిచికారి చేశారు. సమస్యలు విన్నవించకోగానే సత్వరం స్పందించిన మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

చర్చి నిర్మాణం నిలిపివేయడంపై ఆగ్రహం

ఉండి: మండలంలోని చెరుకువాడలో శుక్రవారం రాత్రి పంచాయితీ, రెవెన్యూ అధికారులు పోలీసుల సహాయంతో నిర్మాణంలో ఉన్న చర్చిని కూలదోయడంపై స్థానిక క్రైస్తవులు, క్రైస్తవ నాయకులు శనివారం ఆగ్రహం తెలిపారు. ఉండి సెంటర్‌లో సుమారు అరగంటపాటు ధాస్తారోకో నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నాయంటూ అధికారులు ప్రొక్లెయినర్ సహాయంతో చర్చి నిర్మాణ పనులను కూలగొట్టడం దారుణమని మండిపడ్డారు. కార్యక్రమంలో ఏఐఎఫ్ఎఫ్‌సీఐ(ఫ్రీడం ఫర్ క్రిష్టియన్ ఇంటిగ్రిటీ) జాతీయ అధ్యక్షుడు పీటర్ పుట్టా, రాష్ట్రాధ్యక్షుడు ఎండీ ఇష్మాయిల్, మత్తి రాజ్ కుమార్, పాస్టర్ కన్నిడి హేమ్‌కుమార్,థామస్ స్టాన్లీ తదితరులు పాల్గొన్నారు.


ఉండి సెంటర్‌లో ధర్నా చేస్తున్న దృశ్యం

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన వారిపై కేసు నమోదు.

ఉండి: ఉండి సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించి ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించిన వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.చెరుకువాడ గ్రామంలో నూతిగట్టుకు చెందిన పాస్టర్ కన్నిడి హేమ్‌కుమార్ అనధికారికంగా నిర్మిస్తున్న చర్చి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు చేపట్టిన చర్యలను వ్యతిరేకిస్తూ శనివారం ఉండి సెంటర్‌లలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో ప్రజాశాంతికి అంతరాయం కలిగించడంతో పాటు ట్రాఫిక్ అవరోధంగా రహదారిపై అడ్డంగా కూర్చున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి ఎస్సై కే గంగాధరరావు దర్యాప్తు చేస్తున్నట్లు నట్లు పోలీసులు తెలిపారు.

వెలివెలలో స్వామివార్ల కల్యాణోత్సవాలు

పాలకొల్లు అర్బన్: మండలంలోని వెలివెల గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఉమా సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి, శ్రీ రాధాకృష్ణస్వామి వార్ల కల్యాణోత్సవాలు శనివారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన బోడపాటి విజయ్‌కుమార్ – లక్ష్మీ నాగమణి దంపతులతో అర్చక స్వామి పుల్లేటికుర్తి సత్య వెంకట నాగభూషణం బ్రహ్మత్వంలో స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అమ్మవార్లకు ప్రత్యేక కుంకుమార్చనలు చేశారు.

నిస్వార్థ నాయకుడు నారాయణస్వామి


మాట్లాడుతున్న మంత్రి నాగేశ్వరరావు

ఉండి: నిస్వార్థ రాజకీయ నాయకుడు నారాయణ స్వామి అని పౌరసరఫరా శాఖ మంత్రి కారుమూరు నాగేశ్వర రావు అన్నారు. ఉండి మండలం ఉప్పులూరులో శనివారం నిర్వహించిన మాజీ రాజ్య సభ సభ్యుడు యర్రా నారాయణస్వామి సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నారాయణస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని ఓదార్చారు.అలాగే వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు,మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, కలిదిండి రామకృష్ణంరాజు తదితర వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొని నారాయణ స్వామికి ఘనంగా నివాళులర్పించారు.

మావుళ్లమ్మకు బంగారం సమర్పణ

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణ ఇలవేల్పు శ్రీమావుళ్లమ్మవారికి విశాఖపట్నానికి చెందిన ఉప్పల కార్తీక్, ప్రత్యూష దంపతులు 8 గ్రాముల బంగారం సమర్పించారు. శనివారం ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకుని అక్కడి సిబ్బందికి బంగారాన్ని అందించారు. వారికి ఆలయ సిబ్బంది ప్రసాదం, రసీదును అందజేశారు.

పరీక్షా కేంద్రాల తనిఖీ

ఆకివీడు: మండలంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను, ఏపీఓఎస్ఎస్ కేంద్రాలను శనివారం సర్వ శిక్ష అభియన్ అడిషనల్ కోఆర్డినేటర్ పి.శ్యామ్ సుందర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లోని ఏర్పాట్లను పరిశీలించి, డిపార్టుమెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లకు పలు సూచనలు ఇచ్చారు. పరీక్షా కేంద్రాల్లో అవకతవకలకు తావులేకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు.

ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కాళ్ల: డ్యూటీ ముగించుకుని ఇంటికి సైకిల్ పై వెళ్తున్న వ్యక్తి ని మోటార్ సైకిలిస్ట్ ను డీ కొన్న ఘటనపై కాళ్ల పోలీసు స్టేషన్లో శనివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాళ్ల మండలం బొండాడపేటకు చెందిన కోటిపల్లి పాండురంగారావు సీసలి గ్రామంలోని ఒక ప్రైవేటు ఫ్యాక్టరీ లో పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్రి పని ముగించుకుని సైకిల్ పై వెళ్తుండగా సాయిబాబా గుడి ప్రాంతంలో అతి వేగంగా వెళ్తున్న మోటర్ బైక్ ఢీకొట్టింది. గాయపడిన పాండు రంగారావును భీమవరం పట్టణంలో ని ఆసుపత్రికి తరలించగా అక్కడ నుంచి వచ్చిన స్టేట్మెంట్ మేరకు కాళ్ల ఎస్సై ఎజిఎస్ మూర్తి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వ్యక్తి కనిపించడం లేదని ఫిర్యాదు

సాక్షి, భీమవరం: డ్రైవర్‌గా విజయవాడ వెళుతున్నానని చెప్పిన వ్యక్తి ఆచూకీ కన్పించడంలేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు టుటౌన్ ఏఎస్సై సయ్యద్‌బాజీ శనివారం చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని దుర్గాపురం ప్రాంతానికి చెందిన కె.దుర్గాప్రసాద్ ఈనెల 6న డ్రైవర్ పనికి విజయవాడ వెళుతున్నట్లు కుటుంబసభ్యులకు చెప్పి వెళ్లాడు. అప్పటి నుంచి దుర్గాప్రసాద్ ఇంటికి చేరుకోకపోగా సెల్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు.

కిటకిటలాడిన మేరీమాత ఆలయం

మొగల్తూరు: కేపీ పాలెం సాగర తీరంలో ఉన్న వేళంకిణి మాత (మేరీ మాత) ఆలయం విశ్వాసులతో కిటకిటలాడింది. ప్రతీ ఏటా గుడ్ ఫ్రైడేకు ముందు నలభై రోజులు ముందు నుండి దీక్ష చేపడతారు. గుడ్ ఫ్రైడే రోజున మేరీ మాతను దర్శించుకుని మరుసటి రోజు సముద్రస్నానం అనంతరం మాల విరమణ చేసి తమ మొక్కులు తీర్చుకుంటారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి ప్రతీ వేలాది మంది విశ్వాసులు తరలిరావడంతో శనివారం కేపీ పాలెం బీచ్ కిటకిటలాడింది.